భార్యాభర్తల మధ్య అవగాహన ఎలా వుండాలి?

# శ్రీనివాస్ కథ

# తారతమ్యం

"ప్లీజ్, శోభా!..."

"డోంట్ డిస్టర్బ్ మి!"

"అది కాదోయ్..."

"నేను అనేదీ అది వద్దనే!"

"మొండి పట్టుదల మానవా?"

"మీ పట్టుదల మీరు మానొచ్చుగా!"

"పరిస్థితులు అర్థం చేసుకోవు కదా! ఇది పట్టుదల కాదు..."

"నాది మాత్రం పట్టుదలే!"

"టైమ్ వేస్ట్ చెయ్యకు. అపుడే అర్ధరాత్రి అయింది!"

"మీకు నిద్ర వస్తే మీరు పడుకోండి!"

"నిద్ర పట్టాలంటే... ప్లీజ్, శోభా!"

హంపి శిల్పం వొంపుని గుర్తుకుతెచ్చే శోభన నడుము వొంపులో చెయ్యివేసి నెమ్మదిగా నొక్కుతూ అర్థించాడు మాధవ్

"చెయ్యి తియ్యండి..." శోభన ఒక్కసారిగా అరిచింది.

"ఎందుకు అలా అరుస్తావు?"

"ఇష్టం లేదంటే మీక్కాదు!"

"ఎందుకు ఇష్టం లేదు, శోభా?"

"నన్ను అలా పిలవకండి. శోభట! శోభ! శోభలేని కళావిహీనమైన బ్రతుకయిపోయింది!" పెదవులు విరుస్తూ అంది శోభన. ఎర్రగా తడిగా ఉన్న ఆ పెదవులని చూడగానే మాధవ్ ఆగలేకపోయాడు.

"శోభన పెళ్ళికూతురిలా ఉన్న నిన్ను నీ పేరు — శోభన —తోనే పిలుస్తాలే!"

"సిగ్గు లేకపోతే సరి! ఎపుడూ అదే యావ!"



"సిగ్గెందుకు?" మాధవ్ చిలిపిగా అన్నాడు.

"మీకు లేదని అందర్కీ లేదనుకుంటే ఎలా?"

"అందరి సంగతి ఏమోగానీ... నీ సంగతి మాత్రం బాగా తెలుసు!"

"తెలిస్తే ఇలా ఊరికినే బతిమాలరు!"

"అఫ్‌కోర్స్... కానీ..."

"కానీ లేదు, అర్ధణా లేదు మీరు ఒప్పుకున్నాకనే, నేనొప్పుకునేది!"

శోభన డిక్లేర్ చేస్తున్నట్లు చెప్పి సీరియస్‌గా మాగజైన్ చదువుకోసాగింది.

మాధవ్‌కి వంట్లో రక్తం అప్పటికే వేడిగా పరుగు తీస్తోంది. కసిగా ఆమెకేసి చూశాడు. ఎన్నిసార్లు చూసినా చూడాలనిపించే అందం ఆమెది! వయస్సు పరువాలు ఆమెలో ఉండవల్సిన దానికన్నా కొద్దిగా ఎక్కువగానే ఉన్నాయి. గుండ్రటి భుజాలు, బింకంతో ఎగిరెగిరి పడే పయిట, సన్నని నడుము, లోతైన నాభి, పొందికయిన జఘనం, బారుకాళ్ళు, దానికితోడు తెల్లని పాలమరగ లాంటి చీర, మాచింగ్ బ్లౌజ్, తలలో మత్తెక్కించే మల్లెలు. వివశుడయిపోతున్నాడు. చెదిరిన పయిటలోంచి బ్లవుజ్ పొంగులు, లీలామాత్రంగా బ్రా కన్పిస్తుండటం అతని ఆవేశాన్ని మరింత ఎగదోస్తోంది. ఆమె కూడా పయిట సర్దుకునే ప్రయత్నమేం చెయ్యటంలేదు.

"ప్లీజ్ శోభనా! ఒక్కసారి... ఒప్పుకోవూ?..."

జాలిగా మొహంపెట్టి అడిగాడు. అటువంటి అందాల రాశిని అందేటంత దూరంలో పెట్టుకుని ఆగడం ప్రవరాఖ్యుడికయినా సాధ్యం కాకపోవచ్చు. అందులో మాధవ్ సగటు పురుషుడు — పైపెచ్చు ఆ అందాలరాశి అతను కట్టుకున్న భార్య!

"మీ పని తీర్చాలంటే, నా కోరిక తీర్చాల్సిందే!"

"అబ్బ! దానికీ, దీనికీ ఏమిటి సంబంధం?"

"అబ్బాయిగార్ని ఇక్కడ వొక్కితేనేగానీ లాభం లేదు!"

"తెలుగు పత్రిక చదువుతున్నా నీలో కోరిక కలగటంలేదంటే — నా ఖర్మ!"

"ఇంతంత చిన్న విషయాలు ఈ శోభనేం చెయ్యలేవు!"

"చెపితే వినవు కదా!" అంటూ మాధవ్ విసురుగా మంచం మీద నుంచి లేచి చిరాగ్గా టేప్‌ఆన్ చేశాడు. రెండుసార్లు ఎం.ఏ. చేసి డాక్టరేట్ పొందిన ఒక కవిగారు రాసిన పాట ప్రారంభమయింది!

"ఆపండా బూతు పాటలు!"

"బూతుపాటా? ఇదా? ఈ పాటకోసమే ఆ సినిమా పందరోజులు ఆడింది తెల్సా? ఈ పాటలో బ్రేక్‌డాన్స్ పేరున హీరోహీరోయిన్లు ఎదురెదురుగా నిలబడి పళ్ళు బిగపట్టి నడుములూపుతుంటే... హాల్లో చిన్న పెద్ద, ఆడ మగ తారతమ్యం లేకుండా చప్పట్లే చప్పట్లు!"

"ఛీ!"

ఆ మాటలు చెపుతున్నపుడు మాధవ్‌కి ఆ దృశ్యం గుర్తొచ్చి మొహం మరింత ఎర్రగా మారింది!

"ఒప్పుకో శోభా..." మరోసారి ప్రాధేయపడ్డాడు.

"మీరూ ఒప్పుకోండి!"

"అది కాదు శోభా! ఇపుడు మనకి టి.వి. లేకపోతే అనుకోవచ్చు! కానీ..."

"ఉందిలెండి బోడి బ్లాక్ అండ్ వైట్ టి.వి.! బొమ్మ సరిగ్గా కనబడి చావదు!"

"అది కూడా లేని వాళ్ళకన్నా నయమే కదా!"

"ఏదో సామెత చెప్పినట్లు — గోచీగుడ్డ పెట్టుకున్నవాడు అసలు గుడ్డలులేని వాడిని చూసి నవ్వాడంట — అలా ఉంది మీరు చెప్పేది!"

"నేను కూడా కాదనటంలేదు కదా! నెమ్మదిగా... వీలు చూసుకుని..."

"వీలు చూసుకుని... వీలు చూసుకుని. .. ఇలాంటి కబుర్లు చెప్పకండి! వీలు చూసుకుని ఫ్రిడ్జ్ కొంటానని ఇప్పటికి ఆరునెలలుగా చెపుతున్నారు. ఏది కొన్నారా?"

"అదీ... వీలుపడలేదు..."

"అది వీలుపడకపోతే పోయింది. ఈసారి కలర్ టి.వి. కొని తీరాల్సిందే!"

ఏమిటది శోభా? కలర్ టి.వి. అంటే పది రూపాయలు పెట్టి కొనే వస్తువా?"

"అబ్బే కాదు!... కలర్ టి.వి. అంటే పది కోట్ల రూపాయలు పెట్టి కొవాల్సిన వస్తువు... ప్రపంచంలో మీరొక్కరే కొనబోతున్నారు!"

శోభన విసురుగా చేతులు తిప్పుతూ అంది. ఆ విసురుకి ఏ క్షణాన జారుదామా అని ఉన్న పయిట ఒక్క ఉదుటున జారింది. 'యు'నెక్ బ్లవుజ్ సొంపుల బింకం నుంచి కళ్ళు తిప్పుకోవడం మాధవ్ కి సాధ్యపడలేదు!

"ఏమిటది? తినేసేలా?" శోభన విసురుగా పయిట సరిగ్గా వేసుకుంది.

"కాదనడం లేదుకదా, శోభ!..." సర్ది చెపుతున్నట్లు అన్నాడు మాధవ్. 'అవసరం' అతనిది.

"ఎపుడు కొంటారనే కదా నేను అడుగుతూంట!"

మాధవ్‌కి ఏం చెప్పాలో తెలియలేదు.

"ప్రక్కింటివాళ్ళు చూడండి. చక్కగా ఇన్‌స్టాల్‌మెంట్‌లలో కొనుక్కున్నారు. నెలకి అయిదువందలు కడితే చాలుట! ఎడ్వాన్స్ కూడా ఏమీ ఇవ్వక్కర్లేదు! ఆవిడ మా కలర్ టి.వి. చూద్దురుగాని రండి అని పిలుస్తే తల కొట్టేసినట్లనిపించింది... నేను మాత్రం



ఏం కోరానని! ఆగ్రా వెళ్దాం. సిమ్లా వెళ్దాం అని ఏం అనటంలేదు కదా! పోనీ నా కోసం పట్టుచీరలు కొనిపడెయ్యమనటం లేదు కదా! ఏదో చాలాకాలం పడి ఉండే వస్తువు..."

"అవుననుకో..."

భర్త ఒక మెట్టు దిగాడని ఆ భార్య గమనించింది. తను కూడా ఒక మెట్టు దిగినట్టు నటిస్తేనే కానీ అతను అన్ని మెట్లు దిగడానికి సిగ్గుపడడని గుర్తించింది!

"ఇప్పుడు కొనుక్కోకపోతే ఎపుడు కొనుక్కుంటాం చెప్పండి. రేపు బాబో, పాపో పుట్టుకొస్తే ఖర్చులు మరింత పెరగవూ?"

అతని ప్రక్కకు జరిగి అతని ఛాతీ మీద గుబురుగా పెరిగిన వెంట్రుకలని తన చేతిగోరుతో కదుపుతూ, గోముగా అంది శోభన. ఆ జరగటంలో తన ఎదఎత్తులు అతనికి తగిలీ తగలనట్లు తగిలేటట్లు జాగ్రత్త తీసుకుందామె!

"కానీ... ఇప్పటికే స్కూటర్ ఇన్‌స్టాల్‌మెంట్, గ్రైండర్ ఇన్‌స్టాల్‌మెంట్ ఉన్నాయి కదా!"

"ఆ మాత్రం నేను ఆలోచించలేదనుకున్నారా?... ఈ ఇన్‌స్టాల్‌మెంట్ తీరేవరకూ అత్తకి, మామగారికి పంపడం మానేస్తే సరి!" అప్పటికే ఆమె చెయ్యి అతని లాల్చీ బటన్‌ని తప్పించి అతని హృదయం మీద అటూ ఇటూ నర్తిస్తోంది. ఆమె కళ్ళు మత్తుగా అరమోడ్పులవుతున్నాయి. పెదవులు అదురుతున్నాయి.

"వాళ్ళకి మాత్రం మనం తప్పించి ఎవరున్నారు?"

"మామగారికి పెన్షన్ వస్తుంది కదా! పల్లెటూరిలో అది సరిపోతుంది!"

శోభన నాగినిలా మెలితిరుగుతూ అంది.

"సరిపోతుందనుకో... కానీ ఈ వయస్సులోనే మందు, మాకు అని ఖర్చు ఎక్కువవుతుంది!"

"కావాలంటే రాయమందాం! అంత అవసరమొస్తే మనం మాత్రం పంపడం మానేస్తామా? అయినా మన సుఖాన్నే కదా వాళ్ళు కోరుకునేది!"

ఆమె అణువణువునీ అతనికేసి అదుముతూ అంది.

"అంతేనంటావా?"

స్వతహాగా వెర్రివెధవ అవడం వేరు! భార్య చేతిలో చవటాయగా మారడం వేరు! రాత్రి భర్తని శాసించగల్గిన జాణ సాధించలేనిదేం ఉండదు. భర్త ఎడుము చుట్ట చేతులేసి స్కూటర్ వెనకాల కాలుమీద కాలువేసుకుని దర్జాగా కూర్చునే భార్యగారి భర్తను చూసి అమిత జాలిపడాలి. స్త్రీలకి 'సమానహక్కులు' అని గొంతు చించుకునే వాళ్ళందరూ ఇలాంటి దృశ్యాలని చూసి తీరాల్సిందే!

"అంతే!"

"సరే. అలాగే కొందాం!"

"అలా అంటే కుదరదు అబ్బాయిగారూ! రేపు ఆ షాప్‌కి వెళ్ళి టి.వి. పట్టుకురావల్సిందే!"

అతని ఎడమచెవిని సుతారంగా కొరుకుతూ ఆజ్ఞ జారీ చేసింది.

"దేవిగారి ఆన!"

ఆమెని మీదికి లాక్కుంటూ అన్నాడు

మాధవ్.

"మా వారు మంచివారు!"

పెనవేసుకుని పోతూ, ఏ మాత్రం ఇన్‌హెబిషన్స్ ఉంచుకోకుండా అతని బట్టలు తనంతట తానుగా తొలగించసాగింది శోభన!

మాధవ్ రెచ్చిపోయి కలబడిపోయాడు!

అసలు—

ఈ భార్య ఈ భర్తతో చేస్తున్నదేమిటి?

దీన్ని సంసారమంటారా?

* * *

"కూర్చో!"

"... ..."

"కూర్చోమంటూంటే!"

గోపి బెదురుగా కూర్చున్నాడు.

"నీ పేరేంటి?"

"గో... గోపి!"

"ఏం చేస్తుంటావు?"

"చదువుతున్నా! డిగ్రీ ఫైనల్ ఇయర్!'

ఒక్కసారిగా ఆమె తలెత్తి ఆ కుర్రాడి వంక చూసింది.

"మీ పేరు?" ధైర్యం చేసి అడిగాడు గోపి.

"నీకు ఇదే మొదటిసారా?"

"ఏ... ఏమిటి?"

"ఇలా ఇక్కడికి రావడం!"

"అవును!"

"ఎలా కనిపెట్టావని అడగవేం? ఇప్పటి వరకూ నా దగ్గరికి ఎందరో వచ్చారు. ఇప్పటి వరకూ ఎవరూ నన్ను మీరని పిలవలేదు!"

గోపి ఏం మాట్లాడలేదు.

"ఏ పేరు చెప్పను? అసలు పేరా? మారు పేర్లా?"

"ఎన్ని పేర్లున్నాయేంటి?"

"చాలా! ఒక్కొక్కళ్ళు ఒక్కొక్క పేరు పెడుతూ ఉంటారు. తమ అభిమాన నటీమణుల పేర్లు పెట్టి పిలుచుకునేవాళ్ళు, తనకి అందని ఆడాళ్ళ పేరు పెట్టి పిలుచుకునేవాళ్ళు... ఇలా ఎన్నో పేర్లున్నాయి!"

ఆమె చెపుతుంటే గోపి వింతగా చూడసాగాడు.



## గౌరవం

"తెల్లజుట్టుకు మీ దగ్గరేమైనా వుందా?" అడిగాడు రేవంత్ ఓ మందులషాపులో—

"తెల్లజుట్టున్నవారికి మేమెంతో గౌరవం ఇస్తాంసార్! అంతకుమించి మా దగ్గరేం లేదు!" బదులిచ్చాడు మందుల షాపు యజమాని.

—జోకర్ (హైదరాబాద్)

"ఎందుకొచ్చావిక్కడికి?"

"ఎందుకేమిటి?... అం...దుకే!"

"అందుకే అంటే?"

గోపి ఏం మాట్లాడలేదు.

"నా దగ్గరకెలా వచ్చావు?"

"మా ఫ్రెండ్ ఒకతను చెప్పాడు!"

"ఏమని?"

"మీరు బాగుంటారని!"

"ఎక్కడ?" నవ్విందామె.

"అసలు రావాలని ఎందుకనిపించింది?"

"ఎందుకంటే... మొన్నిమధ్యే బి.ఎఫ్.. "

"ఓహో!"

"... ..."

"ఏంటి? బోర్ ఫీలవుతున్నావా?"

"లే... ల్లేదు!"

"ఫీలవుతూంటావు. నాకు తెల్సు. కమాన్!"

అంటూ మీసాలు కూడా సరిగ్గా రాని అతని పసిమొహాన్ని తన రెండు చేతుల్లోకి తీసుకుని అతని పెదవులని తన పెదవులతో మూసేసి రెండు నిముషాలు అలాగే ఉంచి తర్వాత గాఢంగా ఊపిరి తీసుకుని అడిగింది.

"ఎలా ఉంది?"

గోపి ఆ హఠాత్పరిణామానికి ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు.

"ఏంటి అలా చమట్లు పడుతున్నాయి? అలా అయిపోతున్నావేంటి?"

"ఏం లేదు..."

"ఏం లేకపోవడమేంటి? కొంపతీసి నేను పెట్టిన ముద్దు బాగోలేదేంటి?"

"అదీ... అదీ..."

"ఏమో బాబూ. నాకిందులో వేల్లో ఎక్స్‌పీరియన్స్ లేకపోయినా, కొన్ని సెంచరీల మందినయినా చూసి ఉంటాను!"

"ఎంతమందిని?"

"ఏం? నువ్వే మొదటివాడివనుకున్నావేంటి?"

ఆమె తన జోక్‌కి తనే పడిపడి నవ్వుకుంది. ఆ నవ్వుకి ఆమె కళ్ళవెంట నీళ్ళు తిరిగాయి! ఏ బాధలు గుర్తొచ్చాయో! అంతలోనే మామూలుగా అయింది.

"మొదలెడదామా?"

"ఏంటి?"

"అదే..."

గోపి సిగ్గుగా తలవంచుకున్నాడు.

"దా!..."

అంది ఆమె పయిట ప్రక్కకి తప్పిస్తూ.

గోపి విభ్రాంతిగా చూశాడు. కొద్దిగా జారిన స్తనాలు... వాడిన శరీరం... ఊహల్లో ఎంతో ఆవేశాన్నిచ్చిన అనుభవం చాలా నిస్సారంగా అనిపించసాగింది.

"త్వరగారా!... తర్వాత బయట పాసింజర్ వెయిట్ చేస్తున్నాడు"

"పాసింజర్?"

"అదే. నీలాంటి వాళ్ళకి మేం పెట్టుకునే పేరు!"

గోపి ఉత్సాహం తెచ్చిపెట్టుకుని ఆమె మీదకి వంగబోయాడు.

"ఆగు బాబు! ముందుచెప్పలేదని ఆ తర్వాత నన్ను తిట్టుకుంటే, ఆ ఉసురు

నాకే తగుల్తుంది! సిఫిలిస్ పేరు విన్నావా ఎప్పుడయినా?''

''విన్నాను''

''గనేరియా కూడా ఉంది నాకు?''

''నిజమా?''

''నా దగ్గరికొచ్చే వాళ్ళందరూ నాకంటించేవాళ్ళే కానీ, నా దగ్గర్నుంచి అంటించుకునే వాళ్ళు చాలా అరుదుగా వుంటారు, బాబూ!''

''బాబా? అదేం పిలుపు?''

''అసలు నిన్ను చూడగానే నాకు తమ్ముడూ అని పిలవాలన్పించింది!''

''తమ్ముడా?''

''ఏం బాబూ! చిన్నపుడు నా నుంచి వేరుపడిన నా తమ్ముడికి సరిగా ఇపుడు నీ వయసే ఉండి ఉంటుంది!''

''కానీ... నువ్వేంటి?... ఇలా...''

''ఏం బాబూ? బజారు వేశ్యలకి హృదయాలు, వాటికీ కొన్ని అనుభూతులు, కోరికలు ఉండవనుకున్నావా? సిగ్గు వదిలి, బ్రతకడానికి ఆధారంలేక, మా చర్మాలని చూసి కొనుక్కునే మగపురుగులున్నారని ఇలా బ్రతుకుతున్నాం! అంతేకానీ మాకు ఇష్టమయి, కొవ్వు ఎక్కువయి కాదు!''

గోపి నిర్ఘాంతపోయి ఆమె చెపుతున్నది వినసాగాడు. అప్పటికే అతనిలోని కోరిక అడుగంటింది.

''నేను... వెళ్తాను...'' గొణుకుతున్నట్లు అన్నాడు.

''అపుడే! ఉండు! వచ్చిన...''

''ప్లీజ్... బుద్ధి గడ్డి తినొచ్చాను... నాకు భయమేస్తోంది!''

''నీలో భయం కలిగించడం నా ఉద్దేశం కాదు. ఉన్న నిజాలు చెప్పాను''

''ముందే చెప్పినందుకు థాంక్స్. వస్తాను''

''ఇదిగో... నువ్విచ్చిన డబ్బు...''

''ఉంచండి... మీ టైమ్ వేస్ట్ చేశాను.''

''పర్లేదు. తీసుకో! ఇంత చిన్నపిల్లవాడివని ముందే తెలిస్తే అసలు ఒప్పుకునేదానివే కాదు!''

''థాంక్స్...'' గోపి సిగ్గుపడుతూనే తీసుకున్నాడు.

''నువ్వు ఏమీ అనుకోనంటే ఒక్క




## ఉత్తమ తల్లులు

పెళ్ళయినంత మాత్రాన స్త్రీలు తెరమరుగవ్వనవసరం లేదంటోంది రష్యాకు చెందిన ఓ సాంస్కృతిక సంస్థ. పెళ్ళయి పిల్లలు పుట్టిన తల్లులకు పెద్దయెత్తున ఓ ఉత్సవాన్ని మాస్కోలో ఏర్పాటుచేసారు. ఈ ఉత్సవంలో తల్లులకు ఫ్యాషన్‌షో, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల్ని ఏర్పాటుచేసి ''మదర్–90'' అనే టైటిల్‌ను ఉత్తమ తల్లులకు అందజేసారు. మరి మనదేశంలో మాత్రం ఇలాటి తల్లుల ఉత్సవాల్ని జరిపితే నష్టమేమిటంటారు?

—జూపిటర్

మాట చెప్పనా బాబూ!''

''చెప్పండి—''

''వయస్సు ఉరకలు వేసే వయస్సులో అందరూ చేసే తప్పే నువ్వు చేశావు. ఇందులో సిగ్గుపడాల్సిన పనేం లేదు! కానీ కోరికని అడ్డదారుల్లో తీర్చుకోవాలన్న ఆలోచన కలగజేసే అనర్థాల గురించి ఆలోచించలేదు! ఒక్కమాట అడుగుతాను. నువ్వు ఇలా నా దగ్గరికొచ్చినట్లే... నువ్వు రేపు పెళ్ళిచేసుకునే అమ్మాయికి కూడా ముందే ఎవరితోనయినా...''

''నో! వీల్లేదు...''

''ఆ అమ్మాయి కూడా తన భర్త గురించి అలానే అనుకుంటుంది బాబూ! నువ్వు నీ శీలాన్ని నా దగ్గర కోల్పోయి ఉంటే, రేపు నీ భార్య శీలవతి అయి ఉండాలనే హక్కుని కూడా కోల్పోయి ఉండేవాడివి!... వయస్సు వరదలాంటిది! కట్టుబాట్ల ఆనకట్ట తెగనంతసేపూ పర్లేదు. తెగిందా? అదీ నాలాంటి బురదకాలువలతో కలిసిందనుకో! అర్థమయ్యిందా?''

గోపి నెమ్మదిగా తల ఊపాడు.

''నువ్వింకా జీవిత ప్రారంభంలో ఉన్నావు. బాగా చదువుకుని ఉజ్వలమైన భవిష్యత్‌ని సాధించవలసి ఉంది! ఈ సమయంలో ఇలాంటి పనులు... నీ భవిష్యత్‌ని సర్వనాశనం చేస్తాయి. నేను నిన్ను చూసి జాలిపడ్డాను కనక సరిపోయింది. అదే మరొకరనుకో... రేపట్నుంచీ డాక్టర్ల చుట్టూ తిరగడమే నీ పని అయ్యేది! కాగితం పువ్వులం బాబూ మేము! దూరం నుంచి చూసి ఆనందించడానికే కానీ వాసన చూడటానికి పనికిరాము! ముక్కు పని చెయ్యడం మానేసిన వాళ్ళకయితే పర్లేదనుకో! ఈ విషయం చెప్పడానికే ఇందాక అంత మొరటుగా ప్రవర్తించింది....''

''నా బ్రతుకు నిలబెట్టారు... వెళ్ళి వస్తానండీ...'' గోపి చేతులు జోడించాడు.

''మళ్ళీ రాకు... వెళ్ళు...''

ఆమె కంట్లో ఏ ఆవేదన కలగజేసిందో, నీళ్ళు.

గోపి బయటికి రాగానే అవురావురుమంటున్న ఊరకుక్క ఒకటి లోపలికి పరిగెత్తింది!

ఆమెకి మాట్లాడే ఛాన్స్ ఇవ్వకుండా ఆ మగకుక్క...

అన్నట్టు—
ఈ స్త్రీ చేస్తున్నదేమిటి?
దీన్ని వ్యభిచారమంటారా??

